# నిరంత సమగ్రమూల్యాంకనం గ్రేడింగ్‌పై వివరణ

నిరంతర సమగ్రమూల్యాంకనం గ్రేడింగ్ ఇవ్వడం కొరకు సులువు మార్గాన్ని ఎంచుకోవడం జరిగింది. గ్రేడింగ్ పట్టికలను క్రింద ఇవ్వడం జరిగింది.

| ప్రశ్నలు/ సామర్థ్యాలు | C 0-0.49 | B 0.5-1.49 | B+ 1.5-2.49 | A 2.5-3.49 | A+ 3.5-4.0 |
|---|---|---|---|---|---|
| 1 | 0 | 1 | 2 | 3 | 4 |
| 2 | 0 | 1-2 | 3-4 | 5-6 | 7-8 |
| 3 | 0-1 | 2-4 | 5-7 | 8-10 | 11-12 |
| 4 | 0-1 | 2-5 | 6-9 | 10-13 | 14-16 |
| 5 | 0-2 | 3-7 | 8-12 | 13-17 | 18-20 |
| 6 | 0-2 | 3-8 | 9-14 | 15-20 | 21-24 |
| 7 | 0-3 | 4-10 | 11-17 | 18-24 | 25-28 |

పై పట్టిక నందు ఒకటి నుండి ఏడు ప్రశ్నలు గాని లేదా సామార్థ్యాలను గాని తీసుకోవడం జరిగింది.ప్రతి ప్రశ్నకు మరియు ప్రతిసామర్థ్యానికి(0-4) 5 పాయింట్లు ఇవ్వాలని మనం గమనించాలి.

***వివరణ :*** ఒక ప్రశ్న లేదా సామర్థ్యం మనం తీసుకున్నప్పుడు దానికి మనం 0-4పాయింట్లు మనం గుర్తించాలి.ఒక ప్రశ్నకు లేదా సామర్థ్యానికి 4మార్కులు ఇవ్వాలనుకుంటే 4 పాయింట్లు ఇవ్వాలి.2 మార్కులు ఇవ్వాలనుకుంటే 2 పాయింట్లు వేయాలి. 4 అయితే ఏ+, 2 అయితే బి+ ఇవ్వాలి.

2 ప్రశ్నలు తీసుకున్నప్పుడు ఒక ప్రశ్నలో 3 పాయింట్లు,మరొక ప్రశ్నలో 2 పాయింట్లు వచ్చినప్పుడు మొత్తం 5 పాయింట్లు అనేది పట్టికలో ఎ గా ఉన్నందున ఎ గ్రేడు ఇవ్వాలి.

7 సామర్థ్యాలను మనం గమనించి నట్లయితే ప్రతి సామర్థ్యానికి 4పాయింట్ల చొప్పున 28 పాయింట్లు గా మనం గుర్తించాలి.సా-1 నందు 3, 2 నందు 4, 3 నందు 2, 4 నందు 4, 5 నందు 3 , 6 నందు 0, 7 నందు 3 పాయింట్ల చొప్పున వస్తే మొత్తం పాయింట్లు 19. 19 పాయింట్లు అంటే 18- 24 మధ్య ఉంది కావున మనం ఏ గ్రేడు గా గుర్తించాలి.

తాజా ఉత్తర్వులను మనం గమనించినట్లయితే ఫార్మాటివ్ అసెస్‌మెంట్ ను 3 రకాల సాధనాలలో వచ్చిన గ్రేడులు,పాయింట్లను మనం గమనించి మొత్తం గ్రేడింగ్ ఇవ్వాలి.

1) రాతపరీక్ష 2) ప్రాజెక్టు పనులు 3) ఇతర సాధనాలు ( టీచర్ డైరీ,పిల్లల డైరీ,నోట్‌బుక్స్,పోర్టు ఫోలియో, అనెక్‌డోట్స్,అసైన్‌మెంట్స్ మొ॥)

రాతపరీక్ష లో బి+ గ్రేడు అంటే 2 పాయింట్లు, ప్రాజెక్టు పనులలో ఏ గ్రేడు అంటే 3 పాయింట్లు, ఇతరములలో సి గ్రేడు అంటే 0 పాయింట్లు వచ్చినట్టయితే మొత్తం పాయింట్లు 5 అంటే పట్టికలో 3 కు ఎదురుగా 5 అనేది బి+ గ్రేడు నందు ఉంది కావున మనం మొత్తం గ్రేడును బి+ గ్రేడుగా గుర్తించాలి.

పై పట్టిక నందు ఎలాంటి సందేహాలకైనా క్రింది నంబర్‌లకు కాల్ చేయగలరు.పిల్లలకు ఉపయోగపడే ఎలాంటి టీచింగ్ లర్నింగ్ మెటీరియల్‌నైనా తయారుచేసిన వారికి ఒక కాపీ ఉచితంగా ముద్రించి ఇవ్వబడును.

ఇట్లు


పట్టిక రూపకల్పన : బి.గంగులప్ప 9502300895

ముద్రణదారుడు:టి.గురునాథరెడ్డి 9440054540



ఆంధ్రప్రదేశ్ ఐక్య ఉపాధ్యాయ ఫెడరేషన్ - తంబళ్ళపల్లి శాఖ.